## 45. (116)

"నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను మన వ్యసనములనువహించెను" యెషయా 53:4

పల్లవి:అర్పింతు స్తుతుల్ నీ సిలువలోన జూపిన నీ ప్రేమకై
మరణమొంది సమాధినుండి మరల లేచితివి

1. తలను ముండ్ల కిరీటము బొంది కాళ్ళచేతులు గ్రుచ్చబడి
బలియైతివి గొఱ్ఱెపిల్ల వలె నా కొరకే ఓ ప్రభువా ॥అర్పింతు॥

2. నీ చింత వలన నాకు శాంతి కల్గె నీ సిలువ వలన కిరీటం
నీ మరణమే నా జీవమాయె నీ ప్రేమ గొప్పదెంతో॥అర్పింతు॥

3. నేను జూచెడి మహిమ స్వర్గము నా వలన కలుగదు
ఆనందభాష్పములతోనే స్తుతింతు – ఈ ధనము నా కొరకే

4. నీ సిలువలో తొలగె నా నీచపాపము నే ద్వేషింతునన్నియున్
నీ సింహాసనము నాలోన యుంచుము నిన్ను నే స్తుతింతును